RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక
www.epaper.netidarshini.com
గురువారం 16-4-2026

# బాలికలు ఉన్నత లక్ష్యాలతో చదువుకోవాలి: జిల్లా కలెక్టర్

● బాలసదనాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 15 (నేటి దర్శిని బ్యూరో):** బాలికలు ఉన్నత లక్ష్యాలతో చదువుకుని సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. వరంగల్ నగరంలోని ని బాలసదనాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. బాలికల విద్యాభ్యాసం ,వసతి, ఆహారం వంటి విషయాలను విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. బాలసదనంలోని వంటశాలను పరిశీలించి, భోజన నాణ్యతను పరిశీలించారు. బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉత్తమ సంరక్షణ, విద్యా కల్పించాలని అధికారులకు సూచించారు. దత్తత ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగ్ లో సీట్లు సాధించిన ఇద్దరు బాలికలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు .బుధవారం లక్ష్మీప్రసన్న అనే బాలిక పుట్టినరోజు జరుపుకుంటున్న నేపథ్యంలో ఆమెకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వాసుపత్రిలో హెచ్.పి.వి వ్యాక్సిన్



**ఆమనగల్లు, ఏప్రిల్15(నేటి దర్శిని ప్రతినిధి):** ఆమనగల్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం 14 ఏళ్ల నుంచి 15 ఏళ్ల మధ్యలో ఉన్న ఆడపిల్లలకు"హెచ్ పివి"వ్యాక్సిన్ తీసుకోవాలని ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్యా నాయక్ చెప్పడం జరిగింది.అదేవిధంగా ఆమనగల్లు లో హెచ్ పి వి(గర్భాశయ క్యాన్సర్ నివారణ) వ్యాక్సిన్ ప్రారంభించి టీకా వేయించుకున్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ ను ఇవ్వడం జరిగింది. ఇట్టి అవకాశాన్ని అందరూ ఆడపిల్లలు వినియోగించుకోవాలని చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో 9వవార్డ్ కౌన్సిలర్ ఎర్రవోలు మహేష్,రామ్నుంతల మాజీ ఎంపీటీసీ సరిత పంతు నాయక్,ఖాదర్, కృష్ణ యాదవ్,మహేష్, డాక్టర్ మైమున,ఎం పి హెచ్ ఈవో తిరుపతిరెడ్డి, గుజ్జరి శ్రీనివాసులు, హెడ్ నర్సులు,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పప్పు సమ్మయ్య ముదిరాజ్‌కు మెపా ఘన నివాళులు

● కష్టాల్లో ఉన్న జాతి బిడ్డలకు అండగా మెపా : వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్




**కొత్తగూడ,ఏప్రిల్15 (నేటి దర్శిని):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పప్పు సమ్మయ్య ముదిరాజ్ అనారోగ్య కారణాలతో మంగళవారం సాయంత్రం కన్నుమూశారు. ఈ విషాద వార్త తెలుసుకున్న మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) నాయకులు గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, తిమ్మాపూర్ గ్రామంలో కొద్దిమంది ముదిరాజ్ కుటుంబాలు ఉన్నప్పటికీ, అక్కడ మెపా ఏర్పడి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. సమ్మయ్య ముదిరాజ్ కుమారులు సదానందం, సారంగపాణి, సురేష్‌లకు జాతిపట్ల ఉన్న అభిమానం ప్రశంసనీయం అని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న జాతి బిడ్డలకు అండగా నిలవడంలో మెపా ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని తిమ్మాపూర్ వంటి గ్రామాల్లో కూడా మెపా కార్యకలాపాలు విస్తరించనున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, కొత్తగూడ మండల అధ్యక్షుడు అల్లాడి రాజు, అల్లాడి యాకయ్య, గుంటుక నరేష్, సందీప్, పోలేబోయిన సాంబయ్య, శ్రీను, శ్రీనివాస్, ఉమేష్ తదితరులు, కుటుంబ సభ్యులు మరియు బంధువులు పాల్గొన్నారు.

# రియల్ విజన్ వెంచర్స్‌పై చర్యలు తీసుకోవాలి: కందాడి మహిపాల్ రెడ్డి

● డిటిసిపి, రెరా అనుమతుల్లేకుండా ప్లాట్లు విక్రయం? రియల్ ఎస్టేట్ సంస్థపై ఆరోపణలు
● సెలబ్రిటీ ప్రమోషన్స్‌తో మోసం చేస్తున్నారనే ఆరోపణలు
● ప్రభుత్వ ఆదాయానికి గండి: అక్రమ వెంచర్లపై పోలీసులకు ఫిర్యాదు




KNR TRUST CHAIR PERSON
TELANGANA BATHUKAMMA PARTY FOUNDER& PRESIDENT
MP CONTESTED BHUVANAGIRI
7989676007
H.No.2129/11/1,Vijayapuricolony
Uppal-Hyderabad-500039
kandadimanipalreddy98@gmail.com

Date: 13/04/2026

To,
DSP
ACP గారికి
Yadadri bhuvanagiri district
Telangana state.

విషయం: అక్రమంగా వెంచర్స్ చేసి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు పొందకుండా ప్రభుత్వ మునకు రావలసిన ఆదాయానికి గండి కొట్టడమే కాకుండ ప్రజలను మోసం చేయుచున్నారు సినీ యాక్టర్ ( సెలబ్రిటీ ) తో promotions మరియు advertising చేపిస్తూ ప్రజలను మోస పుచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

ఆర్యా!

నేను అనగా కందడి మహిపాల్ రెడ్డి S/o నర్సిరెడ్డి R/o చందేపల్లి అను నేను Real Vission అనే రియల్ ఎస్టేట్ సంస్థపై ఫిర్యాదు చేయుచున్నాను. గత కొంతకాలంగా ఈ సంస్థ వారు భువనగిరి పరిసర ప్రాంతాలలో ముఖ్యంగా చీమల కొండూరు గ్రామ పరిధిలో విచ్చలవిడిగా అనధికార వెంచర్లను ఏర్పాటు చేసి నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం క్రయవిక్రయాలు చేయుచున్నారు. వీటికి ఎలాంటి DTCP & RERA అనుమతులు లేకుండా, గ్రామ పంచాయతీ తీర్మానాలు లేకుండా, గిఫ్ట్ డీడ్ లు, మార్టిగేజులు లేకుండా చేయడం వలన ప్రతి గుంట సైతం అమ్మడం దీని వలన మౌళిక సదుపాయాలకు మున్ముందు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి మోసపూరిత క్రయవిక్రయాల వలన ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది.ఇలాంటి వెంచర్ వారికి సినీ యాక్టర్ అయినటువంటి సెలబ్రిటీ మురళీ శర్మ ప్రమోషన్స్ చేయడం అడ్వర్టైజ్ మెంట్ లు ఇవ్వడం వలన ప్రజలు మోసపోవడానికి అవకాశం ఉన్నది.కావున తక్షణమే ఇట్టి వెంచర్ వారిపై మరియు మురళీ శర్మ పై చట్టరీత్యా చర్య తీసుకుని గలరని తమరికి మనవి చేయుచున్నాను. వీటికి సంబంధించి పూర్తి సాక్షాధారాలతో మరియు RTI ప్రత్యుత్తరాల సమాచారంతోనే మీ ముందుకు వచ్చి ఫిర్యాదు చేయడం జరుగుతుంది.

ఇట్లు
కందాడి మణిపాల్ రెడ్డి
చందేపల్లి గ్రామం
మోట కొండూరు మండలం
యాదాద్రి భువనగిరి జిల్లా
K N R Trust Chairperson,
Bhuvanagiri Contested M P
Telangana Bathukamma Party Founder & Presider
Ph:9533089631

Copy to
DCP Yadadri Bhuvanagiri
ACP Bhuvanagiri
SHO Bhuvanagiri

Office of the Sub Divisional Police
Bhongir Division

**భువనగిరి, ఏప్రిల్ 14 (నేటి దర్శిని):** అనధికారికంగా రియల్ ఎస్టేట్ వెంచర్లను అభివృద్ధి చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారనే ఆరోపణలతో "రియల్ విజన్ వెంచర్స్" సంస్థపై కందడి మహిపాల్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత కొంతకాలంగా ఈ సంస్థ భువనగిరి పరిసర ప్రాంతాల్లో, ముఖ్యంగా చీమల కొండూరు గ్రామ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లను ఏర్పాటు చేస్తోందని ఆరోపించారు.ఆయన వివరాల ప్రకారం, సంబంధిత వెంచర్లకు డిటిసిపి, రెరా అనుమతులు లేకపోవడంతో పాటు, గ్రామ పంచాయతీ తీర్మానాలు కూడా తీసుకోకుండా ప్లాట్లను విక్రయిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా గిఫ్ట్ డీడ్‌లు, మార్టిగేజ్ వంటి చట్టపరమైన ప్రక్రియలు కూడా పాటించకుండా ప్రతి గుంటను విక్రయించడం జరుగుతోందని పేర్కొన్నారు..ఇలాంటి అక్రమ క్రయవిక్రయాల వల్ల భవిష్యత్తులో మౌళిక సదుపాయాల విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని, అదే సమయంలో ప్రభుత్వానికి రావలసిన ఆదాయం కూడా కోల్పోతుందని ఆయన అన్నారు.మరియు, సినీ నటుడు మురళీ శర్మ వంటి సెలబ్రిటీతో ప్రమోషన్స్, అడ్వర్టైజ్‌మెంట్లు నిర్వహించడం ద్వారా ప్రజలను ఆకర్షించి మోసం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ విషయంపై తక్షణమే సంబంధిత అధికారాలు స్పందించి, రియల్ విజన్ వెంచర్స్ సంస్థపై మరియు ప్రమోషన్స్‌లో భాగమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ఫిర్యాదుకు సంబంధించి తాను ఆర్టీఐ ద్వారా సేకరించిన ఆధారాలు మరియు పత్రాలను సమర్పించినట్లు తెలిపారు.




# ఎస్.కే.ఎస్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు







● మురిసిపోయిన విద్యార్థులు, తల్లిదండ్రులు
● సర్టిఫికెట్ లు అందజేసిన డైరెక్టర్ సురేష్, ప్రిన్సిపాల్ అనిత కుమారి

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 15 ( నేటి దర్శిని):** మండల కేంద్రంలోని ఎస్.కే.ఎస్ (SKS) పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రస్తుత విద్యా సంవత్సరాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థుల కోసం పాఠశాల యాజమాన్యం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా విద్యార్థులందరూ సాంప్రదాయక గ్రాడ్యుయేషన్ డ్రెస్సులు మరియు టోపీలు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తమ విద్యా దశలో ఒక మెట్టు పైకి ఎక్కిన ఆనందంలో చిన్నారులు అచ్చం పట్టభద్రుల్లా మెరిసిపోతూ సందడి చేశారు. ఈ వేడుకలో పాఠశాల ప్రిన్సిపాల్ అనిత కుమారి మాట్లాడుతూ, విద్యార్థుల జీవితంలో ప్రాథమిక విద్య అనేది అత్యంత కీలకమైన దశ అని, పిల్లలు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతోనే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులని, వారి విద్యా వికాసానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ యేకుల సురేష్ మాట్లాడుతూ, నాణ్యమైన విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు చిన్నతనం నుండే గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠశాల యాజమాన్య బృందం సర్టిఫికెట్లను అందజేసి వారిని అభినందించారు. ఈ వేడుకలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల ప్రతిభను చూసి మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్ని, మనిషా, కళ్యాణి మరియు ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.

# చిన్ననాటి మిత్రులు వివాహ బంధంలో 25 వసంతాలు పూర్తి



● ముఖ్య అతిథులుగా 12వ వార్డు కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, సహృదయ ఫౌండేషన్ సభ్యులు...

**ఆమనగల్లు,ఏప్రిల్15(నేటి దర్శిని ప్రతినిధి):** ఆమనగల్లు మండల పరిధిలో సహృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు స్వచ్ఛంద కార్యక్రమాలను గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. ఈ ఫౌండేషన్ సభ్యులు 1991...1992 పదవ తరగతి విద్యార్థుల సమిష్టి కృషితో ఆమనగల్లు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సభా వేదిక నిర్మాణం,సరస్వతీ మాత విగ్రహం వీటి నిర్మాణం సహృదయ ఫౌండేషన్ సభ్యుల సమిష్టి సహకారంతో చేపట్టారు.ఈ ఫౌండేషన్ లో సభ్యులైనటువంటి చిన్ననాటి మిత్రులు గంగిశెట్టి వెంకటేష్ దంపతులు,ఉప్పు వెంకటేష్ దంపతులు,గుర్రం కేశవులు దంపతులు,25 వసంతాల మహోత్సవాన్ని సహృదయ ఫౌండేషన్ సభ్యులతో కలిసి ఈ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 10వ వార్డ్ కౌన్సిలర్ కోగూరి అనితా శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి మిత్రులందరికీ వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి ఈ వేడుకలలో పాలుపంచుకున్నారు. అలాగే ఫౌండేషన్ అభివృద్ధి కొరకు ప్రణాళికలను, సూచనలను, అందరూ పాలుపంచుకున్నారు.ఈ కార్యక్రమంలో సంద వేణుగోపాల్, రవి ప్రసాద్, రేగట్టే శ్రీనివాసులు, రామచంద్రయ్య, సత్యం గౌడ్, అమర్నాథ్ రెడ్డి, శేఖర్ రెడ్డి,దాస కుమార్,యంగలి రమేష్ ,గోవర్ధన్ రెడ్డి, భావండ్ల రమేష్, శంకరయ్య, గోజే ఆనంద్,చెరుకు జనార్దన్, నేటి దర్శిని దినపత్రిక కల్వకుర్తి ఇంచార్జ్ అవ్వారి పాండయ్య, ఏలే శివ కుమార్, కూన శ్రీనివాస్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

